క్లుప్తంగా

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

షాద్‌నగర్‌రూరల్‌: మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహించారు. భజనలు, భక్తిపాటలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారు మోర్మోగింది. అనంతరం రాయికల్‌ గ్రామానికి చెందిన యాదయ్యగౌడ్‌ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాతలను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియచేశారు.కార్యక్రమంలో రఘుగౌడ్‌, రమేష్‌, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్‌, కిషన్‌నాయక్‌, రాఘవేందర్‌, రమేష్‌, నారాయణ, శ్రీనివాస్‌, కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణాచారి భజన బృందం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కార్మికుల సేవలు మరువలేనివి

మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లావణ్య



కార్మికులు, కౌన్సిలర్లను సన్మానించిన చైర్‌పర్సన్‌ లావణ్య

కొత్తూరు: గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లావణ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పారిశుద్ధ్య దినోత్సవం సందర్భంగా కార్మికులు, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యాపారులు, ప్రజలు రోడ్లు, ఇంటి పరిసరాల్లో చెత్తను వేయొద్దని కోరారు. పరిసరాల శుభ్రతకు కార్మికులందరు సహకరించాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య వాహనాలకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్‌ వీరేందర్‌, వైస్‌ చైర్మన్‌ రవీందర్‌, కౌన్సిలర్లు, నాయకులు దేవేందర్‌యాదవ్‌, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

సీపీఐ రాష్ట్ర నాయకుడు పర్వతాలు



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పర్వతాలు

కొత్తూరు: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. పట్టణంలో శనివారం నరేష్‌ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్‌ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పర్వతాలు మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత, విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు. ప్రభుత్వం, ఇతర సంస్థలు అందించే ప్రోత్సాహంతో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశం ఖ్యాతిని చాటాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో పోలీసు, ఆర్మీతో పాటు పలు రంగాల్లో ఉద్యోగాలు సులువుగా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో యువకులు కార్తీక్‌రెడ్డి, ఓం ప్రకాశ్‌చారి, చరణ్‌రెడ్డి, వెంకటేష్‌, రఘు, సురేష్‌, రవి, చంటి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు

షాద్‌నగర్‌: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లికి చెందిన బీజేపీ నాయకులు శనివారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎక్లాస్‌ఖాన్‌పేటలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో బీజేపీకి చెందిన నేతలు వడ్లకుమార్‌, నాగయ్య, రామోజీ, శ్రీను, రాజు, సాయిలు, వెంకటేష్‌, వెంకటేష్‌, వెంకటేశ్వర్‌రావు, భాస్కర్‌, శంకర్‌నాయక్‌లను ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

షాద్‌నగర్‌: దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ పేర్కొన్నారు. వికలాంగులకు ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్‌ అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో శనివారం వికలాంగులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్‌ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్‌ పథకంలో భాగంగా వికలాంగులకు ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ.3016కు అదనం మరో వెయ్యి రూపాయాలు వచ్చే నెల నుంచి ఇవ్వనున్నట్లు సీఎం కేసీఆర్‌ ప్రకటించడం హర్షణీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నంబర్‌ వన్‌ స్థానంలో ఉందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం త్వరలో పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి షాద్‌నగర్‌ను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. అదే విధంగా గోదావరి జలాలను లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానం చేసేందుకు సీఎం కేసీఆర్‌ ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌ గణేశ్‌, నాయకులు యుగేందర్‌, శ్రావణ కుమార్‌ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్‌: వికలాంగుల ఆసరా పెన్షన్‌ పెంపుపై మండలంలోని వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్‌ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్‌, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ చిత్రపటాలకు వికలాంగులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ కృష్ణయ్య, ఏపీఎం భగవంతు, సీసీలు నర్సింహ్మా, యాదయ్య, రాంచంద్రయ్య, జంగయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షుడు మైసయ్య, కార్యదర్శి యాదమ్మ, చిట్టమ్మ, జంగయ్య, చెన్నయ్య, కృష్ణయ్య, రాములు, మమత, ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం

షాద్‌నగర్‌రూరల్‌: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫరూఖ్‌నగర్‌ మండలంలోని వెలిజర్లలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి సీఎం కేసీఆర్‌ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. మహిళలు ఒకరిపై ఆధారపడకుండా చిన్న కుటీర పరిశ్రమలు, ఉపాధిని ఏర్పాటు చేసుకొని స్వశక్తితో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్‌ అనేక పథకాలను అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో బాలమణి, అనిత, అమృత, సక్కమ్మ, లక్ష్మీ, భాగ్య, లావణ్య, కొమురమ్మ, మంగమ్మ, వెంటకమ్మ, సాయిలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

ఆర్టీసీ సేవలతో ప్రయోజనం

విలేజ్‌ అధికారి రవీందర్‌

చేవెళ్ల: ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ విలేజ్‌ అధికారి రవీందర్‌ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సంస్థ కృషి చేస్తోందని చెప్పారు. ఎండీ సజ్జనార్‌ ఆదేశాలతో ప్రతి విలేజ్‌కి బస్‌ ఆఫీసర్‌ అనే కాన్సెప్టుతో విలేజ్‌ అధికారులను నియమించినట్లు తెలిపారు. మండంలోని కేసారం, చేవెళ్ల, దేవుని ఎర్రవల్లి, ఊరేళ్ల గ్రామాలకు సంబంధించి మెహిదీపట్నం డిపో తరఫున విలేజ్‌ బస్‌ ఆఫీసర్‌గా నియమించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో విలేజ్‌ ఆఫీసర్‌గా ఎంపిక చేసిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దయాకర్‌బాబు

షాద్‌నగర్‌రూరల్‌: ఓ వ్యక్తి మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం ఫరూఖ్‌నగర్‌లోని ఉప్పరిగడ్డ తండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకా రం .. కొందుర్గు మండలం ఆగిరాల గ్రామ పంచా యతీలోని గండ్యానాయక్‌తండాకు చెందిన దయాకర్‌బాబుకు ఫరూఖ్‌నగర్‌ మండలం ఉప్పరిగడ్డతండా శివారులో పొలం ఉంది. ఉప్పరిగడ్డ తండాకు చెందిన రవీందర్‌ భూమిని అదులు బదులు చేసుకునేందుకు దయాకర్‌బాబుతో ఒప్పందం కుర్చుకున్నాడు. ఒప్పందం ప్రకారం దయాకర్‌బాబు తన పేరున ఉన్న సర్వే నంబర్‌ 601లో 20గుంటల భూమిని రవీందర్‌ భార్య రాధిక పేరున రిజిస్ట్రేషన్‌ చేశాడు. దయాకర్‌బాబుకు చేయాల్సిన భూమి రిజిస్ట్రేషన్‌ చేసేందుకు రవీందర్‌ కాలయాపన చేస్తూ ఇప్పుడు అప్పుడు అంటూ నాన్చుతూ వస్తున్నాడు. సంవత్సరం రోజుల గడిచినా రిజిస్ట్రేషన్‌ చేయకపోవడంతో విసిగి వేసారిన దయాకర్‌బాబు శనివారం తన కుటుంబ సభ్యులతో రవీందర్‌ ఇంటి ఎదుట ఆందోళనకు దిగాడు. ఇరువురి మధ్య వాగ్వా దం చోటు చేసుకోవడంతో దయాకర్‌బాబు కుటుంబ సభ్యులను రవీందర్‌ దూషించాడు. దీంతో మనస్తాపం చెందిన దయాకర్‌బాబు తనవెంట తెచ్చుకు న్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న దయాకర్‌బాబును చికిత్స నిమిత్తం షాద్‌నగర్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

మొయినాబాద్‌రూరల్‌: మండల పరిధిలో ఆదివారం జగనున్న గ్రూప్‌–1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను రాజేంద్రనగర్‌ అడిషనల్‌ డీసీపీ రష్మీపెరిమళ్‌, చేవెళ్ల ఏసీపీ ప్రభాకర్‌, మొయినాబాద్‌ సీఐ లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలోని అజీజ్‌నగర్‌లో 352 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్‌నగర్‌ జిల్లా పరిషత్‌ పాఠశాలలో జరగనున్న పరీక్షా కేంద్రాన్ని వారు పరిశీలించారు. 50 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాజీ మార్గమే రాజమార్గం

సీనియర్‌ సివిల్‌ జడ్జి శ్రీదేవి, జూనియర్‌ సివిల్‌ జడ్జి కిరణ్‌కుమార్‌



కేసులు పరిష్కరిస్తున్న సివిల్‌ జడ్జిలు

చేవెళ్ల: పెండింగ్‌ కేసులను త్వరగా పరిష్కరించుకునేందుకు రాజీ మార్గమే ఉత్తమమని చేవెళ్ల కోర్టు సీనియర్‌ సివిల్‌ జడ్జి పి.శ్రీదేవి, జూనియర్‌ సివిల్‌ జడ్జి కిరణ్‌కుమార్‌లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని కోర్టు ఆవరణలో ట్రాఫిక్‌ కేసులపై పది రోజులుగా రిటైర్డు సీనియర్‌ సివిల్‌ జడ్జి సాంబశివరావు ఆధ్వర్యంలో కొనసాగిన లోక్‌ అదాలత్‌ శనివారం ముగిసింది. ముగింపు లోక్‌ అదాలత్‌లో చేవెళ్ల సీనియర్‌, జూనియర్‌ సివిల్‌కోర్టుల జడ్జిలు, కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్‌ రూల్స్‌ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని చెప్పారు. ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని మూడు మండలాలు చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్‌ పరిధిలోని పెండింగ్‌ ట్రాఫిక్‌ కేసులు ఈ లోక్‌ అదాలత్‌లో పరిష్కరించినట్లు తెలిపారు. పది రోజుల్లో 1020 కేసులు. ఇతర ఈ–పెట్టి కేసులు తదితర వాటిని పరిష్కరించినట్లు తెలిపారు. మొత్తం 4928 కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్‌ సీఐ వాసు, సీఐలు వెంకటేశ్వర్లు, గురువయ్యగౌడ్‌ ప్రసన్నకుమార్‌, ఎస్‌ఐలు విఠల్‌రెడ్డి, క్రిష్ణ, సత్తయ్య, ఏఎస్‌ఐ చందర్‌నాయక్‌, బార్‌ అసోషియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

లోక్‌ అదాలత్‌లో కేసులు పరిష్కారం

షాద్‌నగర్‌: రాజీమార్గమే రాజమార్గమని షాద్‌నగర్‌ కోర్టు సీనియర్‌ సివిల్‌ జడ్జి రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం షాద్‌నగర్‌ కోర్టులో మెగా లోక్‌ అదాలత్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. కక్షిదారులు చిన్న చిన్న తగాదాలు పరిష్కరించు కునేందుకు లోక్‌ అదాలత్‌ల ఉపయోగపడుతుందని అన్నారు. లోక్‌ అదాలత్‌లో క్రిమినల్‌ కేసులు 174, సివిల్‌, ట్రాఫిక్‌, డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌ కేసులు 489 పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా 6740 ఈ– పెట్టి కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి జీవన్‌ సూరజ్‌ సింఘ్‌, స్పెషల్‌ బెంచి రిటైర్డు జ్యుడీషియల్‌ ఆఫీసర్‌ రవీందర్‌సింఘ్‌, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు సయ్యద్‌ హాఫీజ్‌

కొందుర్గు: తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని జిల్లేడ్‌ చౌదరిగూడ బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు సయ్యద్‌ హాఫీజ్‌ అన్నారు. శనివారం జిల్లేడ్‌ చౌదరిగూడ మండలం కాస్లాబాద్‌ తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తండాలను తామే ఏలుకుంటామనే గిరిజనుల చిరకాల వాంఛను కేసీఆర్‌ నిజం చేశాడన్నారు. తండాలకు కేటాయించిన నిధులు తండాల్లోనే ఖర్చు చేయడానికి మార్గం సుగమమం అయ్యిందన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌ కల్పించి ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. మిషన్‌ భగీరథ పథకం ద్వారా తాగునీరు, రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశారని తెలిపారు. తండాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు కళ్లు తెరుచుకొని అభివృద్ధి గుర్తించాలని సూచించారు. సమావేశంలో నాయకులు జబ్బార్‌, బంగారు రాములు, గోపాల్‌, బాల్‌రాజ్‌, కృష్ణ, రవి పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తదితరులు

నందిగామ: మండలంలోని మొదళ్లగూడలో సర్పంచ్‌ ఉమారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌ ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, నూతనంగా నిర్మించిన గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్‌ మాజీ జెడ్పీవైస్‌ చైర్మన్‌ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీవైస్‌ చైర్మన్‌ గణేష్‌, ఎంపీపీ ప్రియాంక, మాజీ ఎంపీపీలు శివ శంకర్‌గౌడ్‌, వేణుగోపాల్‌ గౌడ్‌, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

మొయినాబాద్‌: పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని వీరన్నపేటలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌ డీకే లక్ష్మీరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వీరన్నపేటకు చెందిన వడ్డె పెంటయ్య(55) ప్రతిరోజు మద్యం తాగి భార్యతో గొడవ పడేవాడు. గురువారం రాత్రి కూడా భార్యతో గొడవపడి, అందరూ నిద్రపోయాక పురుగుల మందు తాగి పడుకున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున పెంటయ్య నోటి నుంచి నురుగులు రావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్‌ వివరించారు.

లక్ష్మీదేవిపల్లిని నిర్మించే వరకు విశ్రమించం

వైఎస్సార్‌టీపీ నేత ఎండీ. ఇబ్రహీం



దీక్షలో కూర్చున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్‌: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించే వరకు విశ్రమించేది లేదని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌ ఎండీ.ఇబ్రహీం అన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు వైఎస్సార్‌టీపీ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మిస్తామని గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష్మీదేవిపల్లి నిర్మాణం చేపడితే ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు లభిస్తుందన్నారు. లక్ష్మీదేవిపల్లిని త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ చెపుతున్నారని కానీ, రాష్ట్ర నాయకత్వం మాట్లాడడం లేదని ఆరోపించారు. రిజర్వాయర్‌ను నిర్మించే వరకు ఈ ప్రాంత రైతులు, ప్రజల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహ్మా, రాంరెడ్డి, బషీర్‌, జాఫర్‌, ఎమ్మార్పీఎస్‌ నాయకుడు నర్సయ్య పాల్గొన్నారు.

క్రీడాకారులకు మంచి భవిష్యత్తు

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి



షాబాద్‌: ఆటల్లో నైపుణ్యం ప్రదర్శించే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్‌ మినీ స్టేడియంలో ఎస్‌పీఎల్‌–2 మండల స్థాయి క్రికెట్‌ టోర్నమెంట్‌ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 50 వేలు రెండవ బహుమతి రూ. 30వేలు నగదు మూడవ బహుమతి 20 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు ప్రతిభను వెలి కితీసేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడుతాయన్నారు. క్రీడల నిర్వహణతో గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడుతాయని తెలి పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వా లని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌, ఎంపీటీసీలు అశోక్‌, చెన్న య్య, వెంకటోరెడ్డి, శేఖర్‌ తదితరులున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

షాబాద్‌: షాబాద్‌ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–2003 పదో తరగతి బ్యాచ్‌ విద్యార్థులు మండల కేంద్రంలోని ఎంఎస్‌ గార్డెన్‌లో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా మహబూబ్‌నగర్‌ డిప్యూటీ కలెక్టర్‌ సుధాకర్‌, షాబాద్‌ సీఐ గురువయ్యగౌడ్‌ హాజరయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు నర్సింహులుగౌడ్‌, దశరథ, కుమారస్వామి, వీరన్న, డేవిడ్‌రెడ్డి, కృష్ణయ్య, యాదిగిరిచారి, నర్సింహులు, విజయలక్ష్మి, మేరీ, జయమ్మ, యావదాస్‌, వేణుగోపాల్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్‌, వెంకటేష్‌యాదవ్‌, ఆంజనేయులు, శ్రీనివాస్‌, సంజీవ, పాండు, రజిత, ప్రసన్న తదితరులున్నారు.